# మానవత్వం చాటుకున్న జనగామ వాసులు



(జనగామ ఏప్రిల్ 18 తెహెల్కా న్యూస్ జనగామ ప్రతినిధి)

జనగామ కు చెందిన మహమ్మద్ అబ్దుల్ ముక్తాదీర్ తన కుటుంబ సభ్యులతో కలసి హైదరాబాద్ నుండి జనగామ కు స్కూటీ పై వస్తుండగా మార్గమధ్యలో నెహ్రూ పార్క్ వద్ద బట్టల బ్యాగ్, సెల్ ఫోన్ మరియు లాప్టాప్ లు స్కూటీ పై నుండి జారీ క్రింద రోడ్ పై పక్కన పడిపోయి ఉండడం గమనించిన జనగామ కు చెందిన బిర్రు సాంబశివారావు, పరాంకుషం కృష్ణ, మరియు బీరెల్లి తిరుపతి రెడ్డి లు వాటిని తీసుకొని వచ్చి జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి అప్పగించగ వెంటనే తన సిబ్బంది తో కలిసి సిసి కెమెరాల ద్వారా వారిని గుర్తించి మహ్మద్ అబ్దుల్ ముక్తాదీర్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి అప్పగించడమైనది

# పార్లమెంటు సాక్షిగా జరిగిన మహిళా రిజర్వేషన్,డీ లిమిటేషన్ ఎన్నికల ప్రక్రియ పై వరంగల్ వాసుల అభిప్రాయం.



వరంగల్ జిల్లా గత కొన్నేళ్ల తర్వాత ప్రతిపాదనలోకి వచ్చిన ఈ రెండు అంశాలు ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరం అన్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజనాల శ్రీహరి.

మహిళల భద్రతకోసం అప్పటి నుండే కాంగ్రెస్ పార్టీ ముందుస్థానంలో ఉంది కానీ బిల్లుల విషయంలో ఈసారి యూటర్న్ తీసుకోవడం శోచనీ యం.అప్పట్లోనే జాతి పిత మహాత్మాగాంధీ ఆచ తణలోకి తీసుకొస్తే.రాజ్యాంగ రచయిత, న్యాయ శాఖ మంత్రి డాక్టర్ బీఆర్ అంబెత్కర్ ఈ బిల్లుకోసం మం త్రి పదవిని త్యాగం చేసిన సందర్భాలు ఉన్నా యని గుర్తు చేసారు.డిలిమినేషన్ ప్రక్రియ బడుగు బలహీన వర్గాలకు చెందిన సీనియర్ నాయకులకు రాజకీయంగా కలిసొచ్చే అంశం.కేవలం దనిక వర్గాల కుట్రలో బిల్లు నిర్వీర్యం కావద్దు.మరొక్కసారి ఆలోచించాలని కోరుతున్నా వరంగల్ వాసులు.

# మహేశ్వరం 10వ వార్డులో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం.



తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 17 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని 10వ వార్డులో సీసీ రోడ్డు పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి.కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ కిచ్చన్న లక్ష్మారెడ్డి సహకారంతో హెచ్ఎండిఏ నిధుల ద్వారా రూ.25 లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్,ఉప సర్పంచ్ జోరల రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ సర్పంచ్ కున యాదయ్య,తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాకి ఈశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు.అలాగే శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్,అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి,మాజీ ఉపసర్పంచ్ కర్రెల రాములు ముదిరాజ్ కూడా హాజరయ్యారు.కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షుడు బంగారుగళ్ల లాజర్,మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా,నియోజకవర్గ సమన్వయకర్త స్వర్ణగంటి సుభాష్,సీనియర్ నాయకుడు జంగయ్య ముదిరాజ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇక గ్రామ పంచాయతీ సభ్యులు,సేవాదళ్ నాయకులు,యూత్ అధ్యక్షులు,గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై పనుల ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.ఈ సీసీ రోడ్డు నిర్మాణంతో వార్డులో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గల్ఫ్ బాధితుల కోసం నాలుగు దశాబ్దాల పోరాటం: సీనియర్ NRI కార్యకర్త షైఖ్ చంద్ పాషా భావోద్వేగంతో రాజీనామా ఆలోచన







హైదరాబాద్ / జగిత్యాల:

నాలుగు దశాబ్దాలుగా గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న భారతీయ కార్మికుల సంక్షేమం కోసం పోరాడుతున్న సీనియర్ సామాజిక కార్యకర్త మరియు కాంగ్రెస్ నాయకుడు షైఖ్ చంద్ పాషా తాజాగా తీవ్ర భావోద్వేగానికి లోనై పార్టీకి రాజీనామా చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలిసింది. దీర్ఘకాల సేవ చేసినప్పటికీ తనను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రస్తుతం సెల్ ఫ్రాజజ కన్వీనర్గా పనిచేస్తున్న షైఖ్ చంద్ పాషా, గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికుల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన ప్రయాణం త్యాగాలు, గ్రామీణ స్థాయి ఉద్యమాలు, విధాన పరమైన పోరాటాలతో కొనసాగింది. దాదాపు 25 సంవత్సరాల క్రితమే అక్రమ రిక్రూట్మెంట్ మరియు మోసాలకు గురైన గల్ఫ్ బాధితుల కోసం ఆయన తన గళం వినిపించడం ప్రారంభించారు. గుర్తింపు లేకపోయినా వేలాది మంది వలస కార్మికులకు న్యాయం చేయడానికి ఆయన నిరంతరం కృషి చేశారు.

గల్ఫ్ బాధితుల కోసం ప్రారంభమైన పోరాటం

2000ల ప్రారంభంలో విదేశాలకు వెళ్లిన కుటుంబ సభ్యులు ఇబ్బందుల్లో ఉన్నారని బాధిత కుటుంబాల నుంచి ఫిర్యాదులు రావడం ప్రారంభమైంది. అక్రమ ట్రావెల్ ఏజెన్సీలు, పాస్పోర్ట్ బ్రోకర్లు పేద కార్మికులను మోసం చేస్తున్నారని ఆయన గుర్తించారు.2006లో దుబాయ్ పర్యటన సందర్భంగా అక్కడి కార్మికులను ప్రత్యక్షంగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. జీతాలు ఇవ్వకపోవడం, పాస్పోర్ట్ స్వాధీనం చేసుకోవడం, నివాస సమస్యలు వంటి అంశాలు ఆయనను కదిలించాయి. దీంతో ఈ సమస్యను జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. జాతీయ, అంతర్జాతీయ మీడియా ద్వారా గల్ఫ్ బాధితుల సమస్యలను ప్రస్తావించారు.

తదనంతరం అప్పటి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారికి లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. దీనితో దుబాయ్కు ఒక ప్రతినిధి బృందాన్ని పంపినట్లు సమాచారం.

అక్రమ ట్రావెల్ ఏజెన్సీల బహిర్గతం

ఈ సమయంలో పాషా అక్రమ ట్రావెల్ ఏజెన్సీలు మరియు పాస్పోర్ట్ బ్రోకర్లపై ఆధారాలు సేకరించారు. మంచి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కార్మికులను మోసం చేసిన కేసులను నమోదు చేశారు.ఈ నివేదికలను ఆయన కింది సంస్థలకు సమర్పించారు:

భారత ప్రభుత్వం
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రాజకీయ నాయకులు
మీడియా సంస్థలు
భారత రాయబార కార్యాలయాలు

ఈ పోరాటం రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల కోసం మాత్రమేనని పాషా పేర్కొన్నారు.

జాతీయ స్థాయి జోక్యం మరియు రక్షణ చర్యలు

ఆయన కృషి ఫలితంగా అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరియు కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. లక్షలాది మంది భారతీయులను ఉచిత టికెట్లతో దేశానికి తీసుకువచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

2008లో భారత్కు తిరిగి వచ్చిన తర్వాత గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అక్రమ ట్రావెల్ ఏజెన్సీల మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

హోమ్క్యాప్ స్థాపన మరియు గుర్తింపు

గల్ఫ్ కార్మికులకు సహాయం చేయడానికి హోమ్క్యాప్ అనే సంస్థ ఏర్పాటైంది. పాషా ఈ సంస్థకు మద్దతు ఇచ్చి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 9 నవంబర్ 2011న ఆయనకు బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు అందజేశారు.

విధాన పరమైన మార్పుల కోసం పోరాటం

పాషా చీ=× వెల్ఫేర్ బోర్డు కోసం పోరాడారు. ఇమ్మిగ్రేషన్ చట్టాల్లో మార్పుల కోసం ప్రయత్నించారు. ఈ చర్యలతో అక్రమ ట్రావెల్ ఏజెన్సీలపై సీబీఐ దాడులు జరిగాయి.

ఈ చర్యల ద్వారా:

మరణించిన గల్ఫ్ కార్మికులకు ?1 లక్ష పరిహారం
అన్స్కిల్డ్ కార్మికులకు శిక్షణ
ఉచిత విదేశీ ఉపాధి అవకాశాలు
జిల్లా వారీగా పాస్పోర్ట్ కార్యాలయాలు

నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో పాస్పోర్ట్ కార్యాలయాలు ఏర్పడ్డాయి.

రాజకీయ నాయకుల మద్దతు

పాషా పనిని పలువురు రాజకీయ నాయకులు ప్రశంసించారు. మెగాస్టార్ చిరంజీవి కూడా ఆయనను ప్రశంసించినట్లు తెలిపారు. ఆయనకు రాజకీయ అవకాశం వచ్చినప్పటికీ ప్రజా సేవనే ఎంచుకున్నారు.

తెలంగాణ ఉద్యమం మరియు 2012 సమావేశం

పాషా తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ కోదండరాం తో కలిసి పనిచేశారు. 2012లో కే. చంద్రశేఖర్ రావును కలుసుకున్నారు. ఐదు గంటలపాటు జరిగిన సమావేశంలో గల్ఫ్ బాధితులకు ?5 లక్షల పరిహారం మరియు చీ=× వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయితే ఈ హామీలు అమలు కాలేదని పాషా పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ పాత్ర -- 2018

2018లో పాషా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఈ అంశాన్ని ప్రస్తావించారు. సీనియర్ నాయకుడు పి. జీవన్ రెడ్డి అసెంబ్లీ మరియు రాజ్యసభలో ఈ అంశాన్ని లేవనెత్తారు.

పి. జీవన్ రెడ్డి ?5 లక్షల పరిహారం హామీని నిలబెట్టారని పాషా తెలిపారు. అలాగే పాషాను మేనిఫెస్టో కమిటీ సభ్యుడిగా మరియు చీ=× సెల్ ఫ్రాజజ కన్వీనర్గా నియమించారు.

పాషా రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేసి గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

తాజా ఘటన2026 ఏప్రిల్ 8న సీఎం హౌస్కు వెళ్లిన పాషాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని తెలిపారు.

“42 సంవత్సరాలు పనిచేసిన నాయకుడికి గౌరవం లేకపోతే నాకు ఎలా ఉంటుంది” అని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు.

రాజీనామా ఆలోచన

పాషా త్వరలోనే పార్టీ అధ్యక్షుడికి రాజీనామా పంపే అవకాశం ఉందని తెలిపారు.

అలాగే తన 140 పేజీల “గల్ఫ్ గాయం” పుస్తకంలో తన పోరాటాన్ని వివరించినట్లు తెలిపారు.

ప్రజా సేవకు అంకితమైన జీవితం

షైఖ్ చంద్ పాషా సేవలు:

గల్ఫ్ బాధితుల రక్షణ
విధాన మార్పులు
అవగాహన కార్యక్రమాలు
చీ=× సంక్షేమం

తెలంగాణ ఉద్యమంఆయన రాజీనామా రాజకీయాల్లో కీలక పరిణామంగా మారే అవకాశముంది.

షైఖ్ చంద్ పాషాNRI TPCC కన్వీనర్

# నేతన్నకు ఆరోగ్య భద్రత మెగా వైద్య శిబిరం కార్యక్రమాన్ని ప్రారం భించిన మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి రవికుమార్.







యాదాద్రి భువనగిరి. తేహెల్కా న్యూస్:

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ చేనేత మరియు జోలి శాఖయాదా ద్రి భువనగిరి జిల్లా నేతన్నకు ఆరో గ్య భద్రత మెగావైద్య శిబిరంకార్య క్రమాన్ని గౌరవ భువనగిరి మున్సి పల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీ వాణి రవికుమార్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ... సంబంధిత వార్డు ప్రజలందరూ కూడా ఇట్టి ఉచిత క్యాంప్ ను విని యోగించుకుని ఉచిత పరీక్షలు చే సుకోవాల్సిందిగా పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో గౌరవ వార్డు స భ్యులు,నాజియా రెహమాన్ జ హంగీర్,భోజిన శారధ ఉదయ్, డాక్టర్లు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహార కార్యక్రమాలు నిర్వహణ-మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య

తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 17 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

మహేశ్వరం ప్రాజెక్టు (ఐసిడిఎస్) పరిధిలోని తుక్కుగూడ సెక్టార్లో పోషణ పక్షవాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఇందిరా,శ్రీదేవి, జ్ఞానేశ్వరి,సబిత,శ్రీలత, విద్యావతి, బిక్షమమ్మ, ఎంపీఓ శైలజ,సిడిపిఓ శాంతిశ్రీ పాల్గొన్నారు.ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.పోషణ పక్షవాడ అనేది మహిళలు మరియు పిల్లల పోషకాహార స్థితిని మెరుగుపరచేందుకు ప్రభుత్వం చేపట్టిన 15 రోజుల జాతీయ ప్రచారం.2026లో 8వ ఎడిషన్ ఏప్రిల్ 9 నుండి 23 వరకు జరుగుతోంది.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.ఈ ఏడాది కార్యక్రమం “మొదటి 6 ఏళ్లలో మెదడు అభివృద్ధిని గరిష్టం చేయడం” అనే అంశంపై దృష్టి సారించింది. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు సరైన పోషకాహారం అందించడం,సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజూ తగినంత నీరు తాగడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు.అలాగే పోషణ ట్రాకర్ యాప్ ద్వారా లబ్ధిదారుల నమోదు, పర్యవేక్షణ చర్యలు చేపట్టారు.

కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల సందర్శన, పోషకాహార విందులు, చిన్నారుల మెదడు అభివృద్ధికి ఆటల ఆధారిత విద్యా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ స్థాయిలో పోషకాహారంపై చైతన్యం




పెంపొందించడమే లక్ష్యంగా అధికారులు తెలిపారు.

